# ధర్మవీర

వేగుచుక్కతో నిద్రలేవడం, వేకువ ఝాములో నిత్యకర్మలాచరించడం, తొలి సంధ్యలో దైవప్రార్థన చేసుకోవటం, ఆ తర్వాత తొలికిరణాలు వీస్తున్న వేళ మేడమీద బాల్కనీలో ఈజీ ఛైర్ వేసుకుని శుచిగా కూర్చోవడం, అప్పటికి పేపరొస్తే దాని పన్లో పడటం కృష్ణమోహన్ గారి నిత్యకృత్యం!

ప్రకృతి చక్రాల్లో ఒకటికొకటి జరిగి రిథమ్ తప్పవచ్చుగాక. కానీ కృష్ణమోహన్‌గారి ఆచారవ్యవహారాల్లో ఒక్కటంటే ఒక్కటీ తారుమారయ్యే అవకాశాలు మాత్రం వుండవు. అదీ పొద్దు పడమటికి వాలే వయసొచ్చినా, 'సూపరిండెంటెంట్ ఆఫ్ ఇంజనీర్' అనే వున్నతమైన పదవిలో వున్నా ఆయనలో వుండే విశిష్టత.

కానీ ఈ రోజు మాత్రం ఆయన ఆచారాలకు తద్భిన్నంగా ఆటంకం కలిగింది. ఉదయం లేచీ లేవంగానే ఒక చేదువార్త విన్నారాయన. తన ఒక్కగా నొక్క కొడుకు కారణంగా ఒక అమాయకుడు చనిపోయాడని తెలిసింది. విషయం తెలుసుకున్నప్పటినుంచి సంబంధించిన విషయాలు చాలా సేకరించారు. ఎంత తెలుసుకున్నా, ఎంత విశ్లేషించినా మనఃసాక్షి తప్పు ఎక్కడో చెపుతూనే వుంది. ఆ తప్పుకు పరిష్కారమేమిటన్న మీమాంస ఈ ప్రభాతం మొత్తం నలిగిపోయారు.

తర్వాత కొడుకు గదివైపు కదిలారాయన, చాలా కోపంతో! ఆ యింట్లో విషాదమేఘాలలుముకున్నట్టు తయారైంది వాతావరణం.

వి. చంద్రశేఖర



"శైలేష్!" పులికేకలాగ ఆ గదిలో అలలుగా ప్రతిధ్వనించింది కృష్ణమోహన్‌గారి కేక.

శైలేష్ అదిరిపోయాడు. ప్రశాంతవదనుడైన నాన్న గొంతులో అంత కోపం యింతకుముందెన్నడూ చూచి వుండలేదు అతను. అసలు నాన్న తన గదిలోకి రావడమే అరుదు. పలకరింపు కూడా ముభావంగానే. సాధారణంగా డైనింగ్ టేబుల్ ముందు కూర్చున్నప్పుడు మాత్రం "ఏరా" అని ముసిగా నవ్వుతారంతే. అటువంటి నాన్న....

కాలేజీకి వెళ్దామని డ్రెస్ చేసుకుంటున్న శైలేష్ డోర్ వద్ద నిలబడిన కృష్ణమోహన్ వద్దకొచ్చి, "ఏంటి నాన్న! ఏమయ్యింది?"

అన్నాడు ప్రశాంతంగా.

అంత కూల్ నెస్ ఎక్స్‌పెక్ట్ చేసి వుండ లేదేమో నిర్లిప్తంగా నవ్వారు కృష్ణమోహన్ "ఏమి తెగియదర్రా నీకు? ఒక అమాయకుడి ప్రాణాన్ని బలి తీసుకున్నానన్న చిన్న దోషభావం కూడా కలగడం లేదర్రా? పైగా ఏమి ఎరగనట్టు ఆ అమాయకపు నాటకము ఒకటి."

శైలేష్ ఆశ్చర్యపోయాడు. ఆ మాటల్ని ఆకళింపు చేసుకునేసరికి కొన్ని క్షణాలు పట్టాయ్. కొద్దిగా అర్థమయ్యేసరికి బిగుసుకుపోయాడు. పైగా ఆయనలోని ఉద్విగ్నత భయపెట్టింది. అంతకు మించి తనని హంతకునిగా ట్రీట్ చేసి మాట్లాడుతున్న తీరు వింతగా అన్పించింది.

"ఏంటి.... ఏంటి నాన్న మీరంటోంది?' నాకేమి అర్థంకావటంలేదు. మీరే సంఘటనను ప్రస్తావిస్తున్నారో అతకంటె తెలియటం లేదు." శైలేష్ అన్నాడు.

"ఏమి తెలియదూ? నీకేమి తెలియదూ? కరుణాకర్ సూసైడ్ చేసుకున్న విషయం కూడా తెలియదూ?" సూటిగా ప్రశ్నించాడు కృష్ణమోహన్.

"కరుణాకర్? అంటే... మా జూనియర్. అతను, అతను ఆత్మహత్య చేసుకున్నాడా? ఎప్పుడూ?"

ప్రశ్నలకు ఎదురు ప్రశ్నలే సమాధానలయ్యేసరికి నవ్వేడు కృష్ణమోహన్. ఈసారి ఆ నవ్వులో నిర్లిప్తత కూడా దొర్లలేదు. భావరాహిత్యమైన నవ్వు!

"అదేరా మీ గొప్పతనము. యిటువంటి విషయాలు మీ దృష్టికి త్వరగా చేరవు. చేరినా అంతగా పట్టించుకోరు. అతను నిన్న సాయంత్రమే ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ రోజు పేపర్లో కూడ వచ్చింది న్యూస్?"

"నిన్నటి వరకు తమతో వుండి, తమలో కలిసిపోయినట్టున్నవాడు, మా జూనియర్ స్టూడెంట్ కరుణాకర్ ఆత్మహత్య చేసుకున్నాడా" నమ్మలేకపోతున్నాడు శైలేష్. నిన్న సాయంత్రం చీకటి పడేవరకు యిటువంటి విషయమెక్కడా దొర్లలేదు. తమ ఫ్రెండ్ సర్కిల్‌లో చర్చనీయాంశం కాలేదు. ఈ రోజు ఉదయం తను యింకా కాలేజీకైనా బయల్దేరలేదు. యిదేమిటి? ఈ దుర్వార్త..." శైలేష్ పరిపరివిధాలా పోతున్నాడు.

శైలేష్ యిక వుండబట్టలేక గబగబా వెళ్లి పేపరందుకుని న్యూస్ కోసం వెదికాడు. ఓ చోట మూలవారగా యిలా వుంది.


ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

వరంగల్, సెప్టెంబర్ 6 : కాజీపేట జంక్షన్ 'ఇ' క్యాబిన్‌డౌన్‌లో బలార్షా సెక్షన్ రైలుపట్టాలపై తలపెట్టి ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. అతన్ని కరుణాకర్ (19)గా గుర్తించారు. అతను స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవలే బి.టెక్ మొదటి సంవత్సరం కోర్సులో జాయిన్ అయ్యినట్టు తెలిసింది. అయితే కాలేజీలో తీవ్రమైన రాగింగ్ వుండటంతో తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తెలుస్తోంది. యిదంతా చాలా చిత్రంగా జరిగినట్టు తెలుస్తోంది. శైలేష్ అనబడే సీనియర్ విద్యార్థి, అతని మిత్ర బృందం మొదట అతన్ని హాస్టల్‌లోని ఓ రూమ్‌కి బలవంతంగా తీసుకెళ్ళారు. పాటలు పాడించటం, మిమిక్రీ చేయించటం, బూతు మాటలు పలికించటం, ఆపై ఒంటిపై బట్ట లూడదీసి గంతులేయించటం చేయించారు. విధిలేక అన్నీ చేయాల్సివచ్చింది. తర్వాత అతని చిరునామా అడిగారు. తను స్థానికున్నేనని, అయితే యింతకు ముందు రెసిడెన్షియల్ స్కూళ్లల్లో, కాలేజీలో చదవడం వల్ల యిక్కడ వుండలేదని చెప్పాడు. ప్రస్తుతం తను వుంటోన్న వీధిపేరు చెప్పగానే అతన్ని ఎగతాళి చేయటం ప్రారంభించారు ఆ అల్లరిమూక. కారణం ఆ వీధిలో వ్యభిచారాలు ప్రబలంగా జరగటం మూలాన. ఈ సంఘటన అతనిపై చాలా ప్రభావం చూపించి వుంటుంది. అందుకే తన కుటుంబం గురించి చాలా తెల్సుకున్నాడు. అతని విచారణలో తన గార్డియన్ అయిన అక్క వేశ్య అని తెలిసిపోయింది. తనని యిక్కడ కాకుండా చదువుల కోసం దూరప్రదేశాలు ఎందుకు పంపించేదో అర్థమయ్యింది. యిది అతనిలో ఓ ద్వేషభావం, కసి ఉద్భవించేలా చేసింది- వాటిని ఎటూ తేల్చుకోలేక చివరకు ఆత్మహత్యచేసుకున్నట్టు తెలిసింది. తన ఒకే ఒక్క ఆశయం.... తన తమ్మునికి గొప్ప చదువులు చెప్పించాలన్నది. అది కూడ నెరవేరకపోవడంతో, అతని అక్క కూడా గార్డినల్ టాబ్లెట్లు వేసుకుంది. ప్రస్తుతం చావు బ్రతుకుల మధ్య హాస్పిటల్‌లో వుంది-

యిలా సాగింది ఆ వార్త.

శైలేష్ చదవటం పూర్తిచేశాడు. "యిందులో మా తప్పేం వుంది నాన్న. కాలేజీలో రాగింగ్ చాలా సర్వసాధారణమైన విషయం. ఏ మూల చూసిన ప్రస్తుతం అదే సందడి. అయినా అతని జీవితాన్ని గురించి, గతాన్ని గురించి ఒకలాంటి న్యూనతాభావంతో వున్నాడతను. పైగా ఆ సందర్భంగా తెల్సుకున్న నిజాన్ని జీర్ణించుకోలేకపోయాడు. ఏ మాత్రం నిగ్రహించుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడంటే అది అతని మనోదౌర్బల్యాన్ని తెలియచేస్తుంది. అంతే కానీ యిందులో మా తప్పేదో ఉన్నట్టు అలా నాపై కేక లేస్తావేమిటి?" శైలేష్ గొంతులో చాలా అసహనం తొంగిచూసింది- చిరాకుగా అటుయిటూ కదలటం మొదలెట్టాడు.

"నీలో శాడిజమ్ వుండి వుండాలి. అదే నిజం కాకపోతే నిన్నటి వరకు మీతో కల్సివున్నవాడు జూనియర్ అయితేనేం, ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడంటే కనీసం సానుభూతి అయినా వుండకపోవునా? అయినా నీ



అపరిపక్వ ఆలోచన్లను ప్రశ్నిస్తే నా పెంపకాన్నే ప్రశ్నించినట్లవుతుంది, వదిలెయ్. కాని నీ 'సమర్ధింపు' వుంది చూశావూ అది మాత్రం చాలా హేయమైనది. వ్యక్తిగా నీ పతనమూ అదే. అయితే ఒకటి మాత్రం గుర్తుంచు కోరా... అతని గతంపై లేనిపోని భయాందో ళనలు రేపారు కదూ. అప్పుడే మీరు అతని ఆత్మహత్య భావనకు అంకురార్పణ చేశారు."

"అయితే ఏమిటి? నేను నీ కొడుకు నన్న విషయం మర్చిపోయి నన్ను నేరస్తున్ని చేస్తున్నారు. మీ ధోరణి నాకేమి అర్థం కావటం లేదు"-

"కొడుకు. హు... ఆ ఒక్క భావమే నాలో యింత సంఘర్షణ కలుగజేసింది. నీకు మంచి చదువు చెప్పించడానికి డబ్బుకు ఏ యిబ్బంది రాకుండా చూశాను. అయితే

అదొక్కటే నేనాశించలేదు. సాంఘిక న్యాయం గురించి సదవగాహన పెంచుకుం టావని సోషల్ ఇవ్ బాలన్సు ఎదుర్కొనే స్పష్టమైన విధానగతిని ఎంచుకుంటావని ఆశ పడ్డాను. అందుకే తగినంత స్వేచ్ఛనిచ్చాను. ఆ స్వేచ్ఛను యిలా దుర్వినియోగపరుస్తా వని మాత్రం కలలో కూడ ఊహించలేదు. నీ ఈ విపరీతాన్ని చూస్తువుంటే నాలో పరిపూర్ణ వ్యక్తిత్వమన్న దానికి మచ్చ ఏర్పడు తుంది. అందుకే అడుగుతున్నాను. కనీసం సాంఘిక న్యాయం గురించైనా ఆలోచించి తప్పు మనఃసాక్షిగా ఒప్పుకో- మధనపడు- అది చాలు నాకు. ఆపై చట్టం దృష్ట్యా ఎన్ని సవాళ్ళైన రానీ గాక, రాకపోనీయ్ గాక,- ఆ విషయంలో నీకు నా పూర్తి సహకారం వుంటుంది."

కృష్ణమోహన్‌గారి మాటలు వింటున్న కొద్దీ శైలేష్‌లో అసహనం అంతకం తకు పెరుగుతూంది. ఏమిటి ఈ మనిషి? ఈ తరహా మనస్తత్వమూ? ఏదైన యిబ్బం దుల్లో యిరుక్కుంటే కొడుకు కోసం, పరువు కోసం చేసిన తప్పునయినా ఒప్పుచేసే తండ్రు లను చూశానుగానీ యిదేమిటి? ఈయన చేయని తప్పుకే ఏద యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనకీ లంకెవేసి తప్పు ఒప్పుకోమంటారు. నాన్న ఎంతో మంచివారూ అనుకున్నాను. కొంపదీసి మెంటల్ షాక్ గానీ, న్యూరిలూ జ్‌గానీ కాదు గదా?!

"చూడండి, మీ లాంటి విశిష్ట వ్యక్తిత్వం, పరిపూర్ణ ఆలోచనా సరళి నాకు లేదు. నా ఆలోచనా పరిధి మేరకు ఆ సంఘ టనలో నా తప్పేమి లేదు. ఆ సాయంత్రం మేము రాగ్ చేసినా చేయకపోయినా నిజం నిప్పులు ఎప్పుడయినా కక్కేది- అప్పుడయినా అతను ఆత్మహత్యచేసుకునేవాడు. అందుకే అంటున్నాను. యిది అతని మనో దౌర్బ ల్యానికి సంబంధించినది. నాకు ఏ సంబంధం లేదు." శైలేష్ విసురుగా అన్నాడు.

నీ సమర్థన నీది- దాన్ని నేను సంజాయి షీగా కోరలేదు. సాంఘిక న్యాయం గురించి ఆలోచించమంటున్నాను. అతనిలో ఓ బల హీనతని యిప్పటి సాంఘిక అసమానతల దృష్ట్యా ఎక్స్‌ప్లాయిట్ చేశారు. అందుకే అతను స్యూసైడ్ కమిట్ చేశాడు. ఆ స్థానంలో నువ్వున్నా అలాగే చేసేవాడివి."

"మీ కాకి గోలేమిటో అర్థంకాదు- ఆ స్థానంలో నేనెందుకుంటాను? నేను సూప ర్నెంట్ ఆఫ్ యింజనీర్ కొడుకుని- వాడె వడో ముష్టివెధవ. అయినా ఈ వాదనంతా నాకనవసరం. నేను మీ నుంచి ఏ సహాయం ఆశించను. సరా?" అంటూ శైలేష్ విసవిసా గుమ్మం వైపు వెళ్ళిపోయాడు.

శైలేష్‌లో అంత అసహనం భరించలేకపో యాడు కృష్ణమోహన్. యిక యిలా లాభం లేదనుకున్నారు ఆయన.

"ఆగు" గర్జించారు కృష్ణమోహన్. ఆ గర్జనకి గదిలోని ప్రతి వస్తువు కంపించి నట్ట య్యింది. శైలేష్ రెండడుగులు వేసాడో లేదో టక్కున ఆగిపోయాడు. ఆ మరుక్షణం నిశ్శబ్దం రాజ్యమేలింది.

అంతసేపు తండ్రి కొడుకుల వాదనలు విన్న జానకమ్మ మాత్రం భయ విహ్వలురా లైంది. ఏదో జరగబోయే కీడును శంకించింది ఆమె మనసు. భర్తలో అంత మొండి తనమూ, రౌద్ర రూపం చూడటం అదే ప్రథమం. సంఘంలో ఆయనకు గౌరవ ప్రతి ష్టలు, పేరు 'రాశులు' పోసుకునున్నాయని మాత్రం తెలుసు. తను నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రాణాల నివ్వటానికైనా సిద్ధమే. సాంఘిక సమానతకై దీక్ష నల్పడం ఆయన ధ్యేయం. అందుకే ప్రతి చిన్న విషయానికి పెద్దగా స్పందిస్తారాయన.

కృష్ణమోహన్ గర్జనకు భయపడి భర్తకు అడ్డొచ్చింది జానకమ్మ తను ఏదో ఒకటి చేయాలన్నట్టు. "ఏమండీ? ఏమిటిదంతా?" లీలగా ఆమె గొంతులో శోకం ప్రతిధ్వనిం చింది.

"నువ్వు అడ్డు తప్పుకో జానకీ" అన్నారు కృష్ణమోహన్. అడుగు లేసుకుంటూ శైలేష్ వద్దకొచ్చి అన్నాడు "ఈ సంఘటన నీకు అన వసరంగానే తోచవచ్చు. కానీ నాకవసరం."

"ఎందుచేత?"

"ఎందుకంటె... ఓ ఇరవై సంవత్సరా లకు పూర్వం నీ పుట్టుకలో కొన్ని సంఘ టనలు జరిగి వుండకపోతే నువ్వు సరిగ్గా యిప్పటి కరుణాకర్ స్థానంలోనే వుండేవాడివి కనుక."

"ఏమిటి మీరంటోంది?"

"నువ్వు నా కొడుకువి కాదని."

శైలేష్ సర్రున వెనుదిరిగాడు తండ్రికేసి ఆ మాట వింటూనే. కృష్ణమోహన్ అవు నన్నట్టు తలవూపారు.

జానకమ్మ చెవులు మూసుకుంది వినలేను ఈ విపరీతమన్నట్టు.

గాలివానలేదు. పిడుగుపాటు లేదు- ఉరు ములు, మెరుపులు అసలేలేవు. కానీ ఆ నిశ్శబ్ద, నీరవ, గాంభీర్య వాతావరణానికి అంత కన్నా వేరే ఏం కావాలి యింకా?!

ముందు కొద్ది క్షణాలు ఏమి అన్పించ లేదు. తర్వాత శైలేష్‌లో అలజడి ప్రారం భమైంది- యిలాంటిది అని చెప్పుకోవటానికి వీలులేని సంఘర్షణ, మనసుని మలిమి వేసే లాంటి బాధ, వ్యధ మొదలయ్యాయి. 'అన్ని


ఆంధ్రసచిత్ర వార పత్రిక

రు. 5000లు టానా

బహుమతి పొందిన

అద్భుత నవల

కెరటాలు- కేరింతలు

పై సంచికలో

ప్రారంభం!

మనోవికారాలకి ఈ జనన మరణాలే కారణాలు' అనే తాత్వికుల మాట నిజమన్పించింది- కన్న తండ్రి సాక్షాత్తు చెట్టంత కొడుకుని పట్టుకుని నువ్వు నా కొడుకువి కాదంటే జుగుప్స కల్గుతోంది- ఒకలాంటి కసి, ద్వేషం కూడా. తర్వాత మరో క్షణానికి 'యిది నిజం కాదేమో' అన్న భావన జనించింది. చస్తూ కూడ ఆశపడటం మానవనైజం.

శైలేష్ నెమ్మదిగా తల్లి దగ్గరికెళ్ళాడు. "ఏమిటమ్మా నాన్న అంటోంది? నువ్వైనా చెప్పమ్మా- నాన్న ఆవేశంలో అంటున్నారని, యిదంత నిజం కాదని- చెప్పమ్మా, ప్లీజ్! నేను నీ కొడుకునే కదమ్మా"- శైలేష్ గొంత గద్గదమైంది.

ఎంత జాలీగా తిరిగిన మనిషయినా, ఎంత గాంభీర్యమైన మనిషయినా చాలా సున్నితమైన చోట దెబ్బతీస్తే యిలాగే ప్రవర్తిస్తారని కృష్ణమోహన్‌కి తెలుసు. ఆదుర్దాతో కూడిన మాటలు... కళ్లల్లో తడివూరే దైన్యత కనపరుస్తారు- శైలేష్‌లో ఈ మార్పు చూడటానికే కృష్ణమోహన్ దెబ్బకొట్టారు. ఆయనకు బాగా తెలుసు 'మధ్యలో మామూలు విషయాలు వదిలేసి 'ఏమిటి పుట్టుక, ఏమిటి చావు?' అని ఆలోచిస్తే జీవితానికి ఏ విశిష్టత ఉండదని'!

"నేను నీకు తండ్రిని కాదురా అంటే మీ అమ్మకు నువ్వు కొడుకువెట్లా అవుతావురా! ? తను గొడ్రాలే. అసలు కథ నేను చెపుతాను. నాతోరా" అంటూ కృష్ణమోహన్ చరచరా కారుగారేజ్ వైపు వెళ్లారు. వెనకే భారమైన అడుగులతో శైలేష్!

వారిద్దరూ కారులో బయల్దేరి బయటికెళ్లడం జానకమ్మ చూస్తూనే వుంది. కానీ ఏం చేస్తుంది? భర్త మాటను గౌరవించటం మాత్రమే నేర్చుకున్న యిల్లాలు. పైగా మొదటిసారిగా ఉత్పన్నమైన ఈ తరహా వాదనలను, మాటలను వింటూ, ఆ అపసవ్యతను సరిగా అర్థం చేసుకోలేక సతమతమవుతూ నోటమాటరాని స్థితిలో వుంది. కళ్లల్లో నీళ్ల మాత్రమే అన్నింటికి సమాధానం!

* * * * * *

"నీ తల్లి పారిజాతం- కరుణాకర్ అక్క!" చెప్పారు కృష్ణమోహన్.

ఒక్క మంచు మాత్రమే గడ్డకట్టదు. బలమైన ఒత్తిడిని మనసుపై ప్రసరింపజేసేటట్లయితే మనిషి కూడ గడ్డ కట్టుకుపోతాడు. ఒత్తిడి మరీ బలమైనదైతే ఆ ఘనీభవస్థానం నుంచి ఎప్పుడు కోలుకుంటాడో తెలియదు. కొంత కాలానికి రికవరీ సాధ్యమయ్యేదయితే మనసుపొరల్లో కదలిక మొదలవుతుంది,. హిమవన్నగం కరిగినట్టు. ఆ చర్య కనుగుణంగా మనిషి మార్పు తథ్యం!

శైలేష్ గడ్డ కట్టుకుపోయాడు. ఒకటే భంగిమ. అందులో మార్పులేదు. తన ఇంద్రియాలు పనిచేస్తున్నాయో లేదో కూడా తెలియటం లేదతనికి.

కారు డ్రైవ్ చేస్తూ విషయం చెపుతున్నారు కృష్ణమోహన్. బయట వర్షం జోరుగా కురుస్తోంది- రోడ్డుపై వర్షపునీరు చారలుగా ప్రక్కలకు ప్రవహిస్తోంది. విండ్ స్క్రీన్‌పై చినుకులు పడి మసగ్గా తయారవుతోందది- వైపర్ సరిగా పనిచేయటం లేదు.

"ఒక్కగానొక్క కూతుర్ని పడుపు వృత్తిలోకి దించకూడదని చాలా ప్రయత్నించింది పారిజాతం తల్లి. కాని ఈవిషనాగుల మధ్య సహజీవనం లాంటి వృత్తి అది. ఎప్పుడో ఒకప్పుడు కాటు తప్పదు కదా!"

"... .... ...."

"అప్పట్లో రాఘవులని ఒక వ్యక్తి వుండేవాడు. అతనే పారిజాతం అమ్మని ఉంచుకున్నాడని అంటారు. అతనికే పారిజాతం పుట్టిందని కూడా చెప్పుకుంటారు. వయసు వచ్చేవరకు కూతుర్ని బాగానే పెంచింది. ఆ తర్వాతనే ఏ నీడ పడకుండా పెంచడానికి చాలా కష్టపడాల్సివచ్చింది. పారిజాతంపై మనసు పెంచుకుని వచ్చిన వారందరికీ దాదాపు చెప్పులతో సమాధానం చెప్పేది- అందకుండా పోయినప్పుడు, దాచిపెట్టినా కొద్ది కోరిక మరింత బలవంతమై వేళ్లూనుకుంటుందేమో! ఒక రాత్రి నలుగురు దుండగులు పారిజాతాన్ని రేప్ చేశారు. ఫలితంగా ఆమె గర్భవతి అయ్యింది."

సీటుకు తలజారగిలివేసి కళ్లు మూసుకున్నాడు శైలేష్. వర్షపు చినుకులు అత ముఖంపై పడి జారుతున్నాయ్. అతని భంమను బట్టి అతను చెప్పేదంతా వింటున్నాడ లేదో చెప్పటం కష్టమే.

కాని కృష్ణమోహన్ యిదేదీ పట్టించు కోకుండా చెప్పుకుపోతున్నారు.

"యిక, పారిజాతం నాకు ఎలా ఎదుయ్యిందో చెపుతాను"-

కృష్ణమోహన్ చెప్పుకుపోతున్నారు... అది యిలా సాగింది.

* * *

20 సంవత్సరాలకు పూర్వం.

శ్రావణ మాసం.

ఆ యేడు అప్పుడే కొత్త చినుకులు పడుతున్నాయ్. శ్రావణ మేఘాలు... ఎప్పుడు కదిలినా నీళ్లే! అలాగే లంకంత కృష్ణమోహన్ బంగళాలో కూడ రెండు శ్రావణ మేఘాలున్నాయ్. ఎప్పుడు కదిలించినా కన్నీళ్లే!

"ఏమండీ" జానకి పిలిచింది.

"ఊ" బదులిచ్చారు కృష్ణమోహన్.

రాత్రి భోజనాలయ్యాక మేడపైన వరండాలో లైట్ వేసుకుని ఈజీ ఛైర్‌లో కూర్చున్నాడు ఆయన. బయట సన్ననిజల్లులు తుంపరగా ముసురుకొడుతోంది. సూదుల్లా జారుతోన్న గుండ్రని చినుకులు నేలపై పడి, తమ వేగానికి ఏదో అడ్డుపడినట్టయి తిరిగి కొంత పైకి లేచి మళ్లీ చాలా వైశాల్యాన్ని ఆక్రమించుకోవాలని క్రిందపడటం... అంతా గమని



## సినీతారల బరువు

సినీ పరిశ్రమలో చాకుల్లాంటి క్రొ అమ్మాయిల రాకతో కొత్త, పాతల మ పోటీ విపరీతంగా పెరిగిపోతోంది. పోటీలో నిలద్రొక్కుకోవాలంటే శరీరా అదుపులో పెట్టక తప్పదని ఫరాహ్, అ తాసింగ్ శరీర బరువును బాగా తగ్గించ రట. అమృతా సింగ్ అయితే క్రొత్త మధ్య బరువు తగ్గటం తప్పనిసరి అని గట్టుకుని మరీ అందరికీ చెపుతోందట. విన్న సినీపరిశ్రమలో ఒక బరువు తగ్గ కాదు అన్నిటికన్నా ముందు అదృ కలసిరావాలని ఓ చెణుకు విసిరారు.

న్నారు ఆయన.

నేలపై పడేది ఒక చినుకు. నాలుగైదిం తో కలసి చిన్న ప్రవాహిక అవుతుంది, సహ నం లాగన్నమాట! తర్వాత వాగులుగా, దులుగా ప్రవహించి సముద్రంలో కలుస్తుంది. క్కటే లక్ష్యం, సాగర సంగమము! అలాగే నిషికి కూడా. కానీ మధ్యలో బంధా ని, అనుబంధాలనీ, విలువలని కొన్నింటిని ర్పించుకుని....

తన ఆలోచన్లలో తానువున్న కృష్ణమో న్ జానకి రాకను ఆమె పిలుపుతో తప్ప మనించలేదు. ఆమె వచ్చి కుర్చీ ప్రక్కనే లపై కూర్చుంది.

ఇద్దరూ ఒక్కటే విషయం మాట్లాడాల కున్నప్పుడు మౌనమే పుడుతుంది కాబోలు!

కొంతకాలం మౌనం తర్వాత జానకి ంది- "యింకెంత కాలం ఈ యిల్లు ఏ ందడికి నోచుకోకుండా వుంటుంది."

ఆమె ప్రశ్నలోని ఆంతర్యం అర్థమవు తూనే వుంది. కానీ అందుకు తనేం చేయ లడు? ప్రశ్నించుకున్నాడు ఆయన.

"ఏమండీ? మీరు మరో పెళ్లి చేసుకో కూడదు?" అభ్యర్థన మించి మరో భావం లేదు జానకిలో. ఉరుములు, మెరుపులు లేని డుగుపడింది.

"ఏమిటి జానకీ, ఏమిటి నువ్వం టోంది?"

"తప్పేమిటి అంటున్నాను? ఈ యిల్లు పిల్లపాపలతో కలకల్లాడాలనీ..."

"చాల్లే, కాస్త మౌనంగా వుంటావా? మీ ఆడాళ్లకు పిల్లపాపలు.... యింతకంటె మంచి ఆలోచన మరొకటి ఏదీ వుండదా? అయినా... యినా దేవతలాంటి నిన్ను వదిలి మరో పెళ్లి... అసలా ఆలోచన ఎలా వచ్చింది నీకు?" కృష్ణమోహన్‌లో ఒక లాంటి జీర, ఆకళింపు కాలేని విషయం నుంచి ఉద్భవించిన బాధకు సంకేతం.

"నేను ఎంత కాలమిలా మీతో...."

కృష్ణమోహన్ అడ్డుపడి సున్నితంగా ఆమె నోరు మూసాడు. ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని తలని మెత్తగా స్పృశించాడు.

"అందుకే డాక్టరు దగ్గరకు పరీక్షలని, అవని, యివని వెళ్లడం నాకు ఇష్టముండదు అన్నాను. వాళ్లు రకరకాలుగా చెపుతారు. యుటెరస్ లేదని, ఉంటే రెండు, మూడు న్నాయని, సగమే వుందని! అవన్నీ పట్టించు కోకూడదు. ఈ సృష్టిలో ఏదీ అసంభవం కాదు. క్షణానికో మలుపు.... అదే మనిషి జీవితానికున్న ప్రత్యేకత."

ఊరడిస్తున్నాడుగానీ ఆయనకు తెలుసు జానకికి యిక ప్రెగ్నెంట్ అయ్యే అవకాశం లేదని. కానీ జానకి లాంటి అమృతమూర్తి దొరుకుతుందని నమ్మకం లేదు.

## ధర్మవీర

"చూడు జానకీ, నువ్వు ఓ జీవిత సత్యాన్ని అర్థం చేసుకోవడంలేదు. పిల్లలు, వంశోద్ధారకులు వుండాలనీ ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ అది ఎప్పుడు నిజమంటే ..... ఆ పిల్లలు పువ్వుల్లా పెరిగి పెద్దయి ఉన్నత శిఖరాలను అందుకుని మహనీయులైనప్పుడు. ఏదో మొక్కుబడిగా పెరిగిన పిల్లలు వయసు మీరినాకొద్దీ రాక్షసులయితే ఏం ప్రయోజనం చెప్పు? అప్పుడు యింత కంటె నరకం అనుభవించాలి."

జానకి భర్త భుజంపై తలవాల్చి ఏడుస్తూనే వుంది. ఆమెకు తెల్సు, ఆయన విన రని, ఈ ప్రస్తావన తీసుకురావడం శుద్ధ దండగని. యిటువుంటిదే సంఘటన యింతకు ముందెన్నిసార్లు జరగలేదని? అయినా. ...

"లే, జానకి! లే. లేచి కళ్లు తుడుచుకో. అనురాగ దాంపత్యంలో యిటువంటి రాగాలు పలుకకూడదు. మనం ఒకరికొకరం పిల్లలం కాదా ఏం? అన్ని ఆప్యాయతలు మనమే పంచుకుందాం" కృష్ణమోహన్ నవ్వటానికి ప్రయత్నించారు.

ముసురు యింకా అలాగే కురుస్తోంది. బయట నుంచి వచ్చే చల్లనిగాలి మెత్తగా స్పృశిస్తూ బాధాతప్త హృదయాలను ఊరడిస్తున్నట్టుంది.

కొద్ది క్షణాలు మౌనంగానే గడిచాయ్.

ఆ తర్వాతే ఒక అద్భుతం జరిగింది. ఆ దంపతుల జీవితంలో అది పెద్ద మలుపు!

ఉన్నట్టుండి, ఓ పసిబిడ్డ ఏడుపు విన్పించింది. ఎక్కడో దూరంగా... కానీ యిక్కడెక్కడో దగ్గరి పరిసరాల్లో....

అదే ఆ దంపతుల హృదయాల్లో వీణలు మ్రోగటం!

అదే ఆ యింట్లో ప్రశస్తమైన రాగాలాపన జరగటం!

కృష్ణమోహన్ గబగబా క్రిందకు పరుగెత్తాడు టార్చ్ అందుకుని. వెనుక జానకి ఆయాసపడుతూ ఆయనను అనుసరించింది.

క్రింద లాన్‌లో, చెట్ల పక్కన చూశాడు. ఏం లేదు. కానీ పసిపిల్లాడి ఏడుపు మాత్రం అంతకంతకు ఉధృతమవుతూనే వుంది. అపుడే పుట్టిన బిడ్డలాగ వుంది. కంఠంలో ఏడుపులో స్థాయి 'పిచ్' అలాగుంది.

ఆ ఏడుపు వస్తున్న దిశకేసి పరుగుతీశాడు. బయట వీధిలోకెళ్ళాడు. ఆ వీధి అంతమయ్యేచోట, ఓ చోట చెత్తకుండి ప్రక్కన... గుబురుగా పెరిగిన పిచ్చి మొక్కల మధ్యన... ఆ ఏడ్పు అక్కడి నుంచే ఉద్భవించింది!

అక్కడ ఎర్రటి పసిబిడ్డ. యింకా కళ్లయిన తెరవని పసిపిల్లాడు, ముసురులో తడుస్తూ. పండంటి బిడ్డడు.... తడారని అందం... అలేఖ్యతను వీడని అరవిరిసిన పుష్పం. కృష్ణమోహన్ ఏ మాత్రం ఆలస్యం చేయకుండ ఆ బిడ్డను తీసుకుని భుజంపై వేసుకున్నాడు. అలా ఎత్తుకునే సరికి పిల్లవాడికి వెచ్చదనం తగిలి ఏడుపు ఆపేశాడు.

వెనుకగా వచ్చిన జానకి పిల్లవాన్ని అందుకుని ముద్దులతో ముంచెత్తింది. 'దేవుడనేవాడున్నాడు' మనస్ఫూర్తిగా నమ్మిందామె.

కృష్ణమోహన్ మాత్రం పాపను 'ఎవరు పడేశారు' అనుకుంటూ యింకాస్త ముందుకెళ్లి చూడటం ప్రారంభించాడు. అందుకు ఎక్కువగా కష్టపడవవసరం లేకుండా పోయింది.

హంతకుడు హత్య జరిగిన చోటుని చూడాలని ఎలా ఆరాటపడ్తాడో అంతకంటె ఎక్కువగా మాతృత్వపు మమకారాన్ని పడేసుకున్న చోటు చూడటానికి తల్లి ఆరాటపడుతుంది.

బిడ్డ ఏడుపు ఆగిపోగానే ముందుకెళ్లే ఆమె ఆగిపోయింది. వెను తిరిగి మళ్లీ అక్కడికే పరుగెత్తుకొచ్చింది. ఆమె పారిజాతం!

వర్షంలో తడుస్తున్న ముక్కుపచ్చలారని అమ్మాయినే చూశాడు కృష్ణమోహన్. కళ్ళల్లో దైన్యం... ప్రపంచమెరుగని అమాయకత్వం....

పారిజాతం కృష్ణమోహన్ కేసి చూసి చేతులు జోడించింది. "నేను కుంతిని కాదు. డబ్బున్న మనిషిని కాదు. ఒంట్లో కోరిక నింపుకుని చేసిన అపచారం కాదు యిది. చేయని నేరానికి నేను శిక్ష అనుభవించాను. అలాగే ఏమి చేయని నేరానికి నా బిడ్డడు

### ఆశ-దురాశ

*పాతికుంటే ఫీజు కట్టేవాడిని*
*పరీక్షరాస్తే పిలుపు వచ్చేదేమో!*

*ఏడొందలు ఏమి జీతము*
*ఏడాదికి యాభై పెంచితే బాగుండు!*

*బేసిక్ పెరిగితేసరా బోనస్ మాట*
*పీయఫ్‌లు ప్రివిలేజి లీవులూ లేవే!*

*అన్నీ వున్నా ఆఫీసరుకాలేదే*
*అయితే మాత్రం ఆందోళన లేదా!*

*ప్రైవేటుకదా ప్రభుత్వము కాదే*
*స్టేటుకంటే సెంట్రలైతే బెటరు!*

*బ్యాంకుకన్నా ఇన్కంటాక్స్‌రైటు*
*అంతులేదు ఆసామి ఆశకు!*

*ఆశ అందరినీ ముందుకు నడిపిస్తుంది*
*అన్నీ అమరాక దురాశ దుఃఖపెడుతుంది!*

-చంద్ర

కూడ....." ఈ మాటలు చెప్పటానికి శబ్దాలు అవసరంలేదు. ఆమె నిలుచున్న తీరు వర్షిస్తున్న కళ్లు చాలు!

"శిక్ష ననుభవించవలసినవసరంలేదు" కృష్ణ మోహన్ అన్నాడు.

* * * *

కారు ముందుకు దూసుకెళ్తుంది బాగా ఉధృతమయిన వర్షాన్ని రెండుగా చీల్చు కుంటూ. ఏటవాలుగా పడ్తున్న జల్లులు శైలేష్‌ని తడిపేస్తున్నాయ్. అతని భంగిమలో మార్పేమి లేదు.

"యిదుగో, యివే పరిస్థితులు. యివే చినుకులు, యిదే వర్షం- అప్పటిలాగే యిప్పుడూ వర్షంలో తడిసిపోతున్నావు!"

"నీ తల్లి చెప్పినట్టు ఆమె కుంతికాదు. సూతవంశంలో పుట్టినవాడివి. అదృష్టం కొద్దీ రాజవంశం చేరావు! జానకమ్మ కొడుకువ య్యావు"

"... .... .... "

"మరి రెండేళ్లకనుకుంటాను. మరో మోసంలో చిక్కుకుని పారిజాతం తల్లి కూడా ప్రెగ్నెంట్ అయ్యింది. మరో మగబిడ్డని కని ఆవిడ కన్నుమూసింది. లేకపోతే పారిజాతం జీవితం యింకో తీరుగా వుండేది. తల్లిపోయిం దన్న సానుభూతి చూపిస్తూ దగ్గరకు తీసిన రాఘవులు పారిజాతాన్ని రొంపిలోకి దించాడు. తమ్ముని పోషణభారం తనపై మోపుకుని దేవుడిపై భారం వేయక తప్పిందికాదు ఆవిడకు."

చెప్పేదంతా అయిపోయిందన్నట్టు శైలేష్‌కేసి చూశాడు కృష్ణమోహన్.

"యిప్పుడు చెప్పు. కరుణాకర్ ఆత్మహత్యకు బాధ్యులెవరవుతారో?"

"దయచేసి కారుని యింకాస్త తొందరగా పోనిస్తారా?" అడిగేడు శైలేష్. ఆశ్చర్యపోయాడు కృష్ణమోహన్.

అప్పటికి కారు హాస్పిటల్ గేట్ లోంచి రివ్వున దూసుకొచ్చి ఆగింది. కారు ఆగిన మరుక్షణం శైలేష్ డోర్ తెరుచుకుని బాణంలా లోపలికి పరుగెత్తాడు. ఎన్‌క్వైరీ వద్ద క్షణం ఆగాడో లేదో ఎమర్జెన్సీ వార్డులోకి మళ్లీ పరుగుతీశాడు. ఆ పరుగు పంతొమ్మిదో నెంబర్ బెడ్ వద్ద ఆగింది.

ఆ బెడ్‌పై పారిజాతం వుంది, వడలిపోయిన కాడలాగ. ముఖంలో వెలుగులేదు. స్పృహ కూడా లేనట్టుంది భారంగా కళ్లు మూసి వున్నాయి. ఒక [illegible] డెక్స్ట్రోస్ [illegible] ఎక్కుతున్నాయి

ఆమెనలా చూసేసరికి శైలేష్‌కి ఒక్కసారిగా దుఃఖం ముంచుకొచ్చింది. కానీ ఏడవడం వల్ల ప్రయోజనం ఉండదనుకుని ఒక్కో అడుగువేస్తూ బెడ్ దగ్గరకు వచ్చాడు. బెడ్‌పై తల్లి నిస్సహాయంగా పలవరిస్తుండటం చూసి చలించిపోయాడు. తర్వాత ఓ క్షణం కళ్లు మూసుకుని ఆలోచించాడు.

కళ్లు తెరిచి రెండు భుజాలపై చేతులు వేసి కుదుపుతూ "అక్కా, అక్కా!" అని పిలిచాడు శైలేష్. కొంతసేపటికి ఆమె బలవంతంగా కళ్లు తెరిచి చూసింది.

"నేనక్కా కరుణాకర్‌ని. నే వచ్చానక్కా. యిక ఎప్పటికి నిన్ను వదలివెళ్లిపోను."

పారిజాతం కళ్లల్లో చాలా సంతృప్తిని గమనించాడు శైలేష్. "దేవుడా! నా తల్లి నెలాగయినా రక్షించు" అనుకున్నాడు మనసులో.

అప్పటికి అక్కడికి వచ్చిన కృష్ణమోహన్ ఆ దృశ్యం చూసి చలించిపోయాడు. ఆనందం కంటె దుఃఖమైన భావమే ఎక్కువగా వుంది ఆయనకు. నిశ్చలత. ఒకలాంటి భావరాహిత్యం ఆయనలో. ఒక మంచి ఆలోచన, అలాగే ఒక చెడు ఆలోచన మనిషిని ఎక్కువగా బాధించదు. కానీ ఈ భావ రాహిత్యం బాధిస్తుంది.

తాము పొందిన తృప్తి నుండి ఏదో మాట్లాడటానికి చేస్తున్న ప్రయత్నాలన్నీ వృధా అవుతున్నాయ్. అటు పారిజాతం అంతే. యిటు కృష్ణమోహన్ అంతే!

అందుకే ఏమీ మాట్లాడలేక మెల్లగా వెళ్లి శైలేష్ భుజంపై చెయ్యేశాడు కృష్ణమోహన్. అందులో అభినందన వుంది. శైలేష్ ఆయనకు అభిముఖంగా తిరిగి చేతులు జోడించాడు.

"యింతకాలం మీరు నన్ను కన్న కొడుకులా పెంచినందుకు కృతజ్ఞుణ్ని. మీ రుణం ఈ జన్మలో నేను తీర్చుకోలేనిది."

కృష్ణమోహన్ జోడించిన శైలేష్ చేతులను అందుకుని ఆప్యాయంగా నిమిరాడు. "వద్దురా, అంత మాట అనకు"- అన్నా నను కున్న మాట గొంతు దాటి రాలేదు అనంతమైన దుఃఖం. అదే మిగిలింది కృష్ణమోహన్‌కి.

* * * *

ఒంటరిగా వచ్చిన కృష్ణమోహన్‌ని చూసి ఆశ్చర్యపోయింది జానకి. "ఏమండీ, బాబు ఏడండీ?"

ఆ మాటనేసరికి తడితలను తడుచుకుంటున్న కృష్ణమోహన్‌లోఅంతర్మధనమే ఉధృతమై బాధగా మారింది. అది మరింత ఉధృతమై... మహోధృతమై దుఃఖంగా మారింది. కృష్ణమోహన్ చరచరా వెళ్ళి మేడపైన ఈజీ చైర్‌లో కూలబడ్డారు. కన్నీళ్లు వాగులే అయ్యాయి, బయట వర్షంలాగే.

జానకి పైకొచ్చి అడిగింది. "ఏమైందండీ, బాబునేమైనా అన్నారా?" ఆమె అనుమానం అంతకంతకు పెరిగి మహోవృక్షమవ్వసాగింది.

"మోసం చేశాను జానకి, నిన్ను మోసం చేశాను."

"ఏమంటున్నారు?"

"అవును జానకి. నవమాసాలు మోసి కనిపెంచిన నీ కొడుకు- కాదు మనబ్బాయిని మనకు కాకుండ చేశాను. వాడు ఎవరు కన్నకొడుకో అని కట్టుకథలు కల్పించి చెప్పి మనకు దూరం చేశాను. వాడు.... వాడు యిప్పుడెంత మారిపోయాడో తెలుసా?"

జానకి హృదయం భగ్గుమంది. కనిపెంచిన మాతృమమకారాన్ని నట్టింట్లో నిలుపునా హత్యచేసినట్టు గిలగిల్లాడింది. యిదంత జరగ డానికి ఒక చిన్న కథ... కల్పించి చెప్పిన కట్టుకథ సరిపోయిందా? యిక అణుబాంబులు, న్యూక్లియర్ వెపన్‌లూ ఎందుకు?

## అసలు దేవరహస్యం!



బొంబాయిలోని ఓ పెద్ద స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మాదక ద్రవ్యాల నిరోధక ఉద్యమ సమావేశానికి గోవిందాకి పిలుపు రాగా అబ్బే! నాకెలా వీలవుతుంది. అమితాబ్‌బచ్చన్‌తో 'హమ్' సినిమా షూటింగ్ వుంది రాను పొమ్మన్నాడు. కానీ ఆఖరికి అమితాబే షూటింగ్ క్యాన్సిల్ చేసుకుని మరీ సమావేశానికి హాజరవుతున్నాడని తెలిసి తనూ హాజరయ్యాడు.

అసలు సంగతి ఏమిటంటే ఆర్గనైజర్స్ పంపిన పుత్తరం ఆంగ్లంలో వున్న మూలంగా దానిని గోవిందా అసలు చదవనే లేదట. అంటే ఆంగ్లంలో ప్రవేశం అంతంత మాత్రమే అనుకోవాలా?

"నేను ముందు నుంచి చెపుతూనే న్నాను. నా మాట ఎప్పుడైన వింటేగా? ఘంలో గౌరవ ప్రతిష్టలున్నాయని మిమ్మల్ని రవంగా చూస్తు వస్తున్న నాకు... మీతో ాట్లాడాలంటేనే ఆమడ దూరం వెనక్కి గ్గే నాకు యింత ద్రోహం చేస్తారా? నా డుకును నాక్కాకుండ చేస్తారా? మాతృ ధాన్ని తెంపి శోకగ్రస్తురాల్ని చేసిన ఆ పం ఊరికేపోదు" ఆవేశంగా శాపనార్ధాలు ట్టసాగింది జానకి.

అంతధాటిగా భర్త ఎదుట యింతకు ంది మాట్లాడి ఎరగదు జానకి. యిప్పుడు ాట్లాడిన ఆయన చేసేదేముంటుంది? తను కూడా దాదాపు అదే ఆలోచనల్లో న్నాడు, 'తప్పు చేశానా?' అని.

ఒక అంశాన్ని గురించి మనస్తాపం దటం మొదలుపెడితే మొదట ఆవేశంలో క ఆలోచనలేని విచక్షణా రాహిత్యం... తర్వాత ఆలోచనతో కూడిన యధార్థం చరమవుతాయ్. అలాగే జానకి కూడ!

"ఏమండీ. వాడిప్పుడెక్కడున్నాడు?"

"పారిజాతం- అదే స్యూసైడ్ చేసుకున్న రుణాకర్ అక్క వద్ద. హాస్పిటల్‌లో."

మరికొన్ని క్షణాలు ఆలోచనలో పడింది నకి. ఆలోచించిన కొద్దీ ఆవేశపు విషబీజాలు

## ధర్మవీర

కరిగిపోవడం... అనుమానపు మంచుతెరలు తొలగిపోవటం జరిగాయి.

"ఏమండీ, నన్ను మన్నించండి! ఆవేశంలో ఏదో ఏదో అన్నాను. అయినా యిందులో మీ తప్పేం వుంది? మీకు తోచి మీ పరిధిలో మంచే చేశారు. ఈ అక్షరాస్యత స్వార్ధాన్ని పెంచుతోంది తప్ప మరొకటి కాదు. కరుణాకర్ తన అక్క గురించి నిజం తెలిసినందుకు అవమానంగా భావించి ఆత్మహత్య చేసుకున్నాడు. అది తెలియక చదువు పూర్తయి ఒక పొజిషన్ కొచ్చిన తర్వాత నిజం తెలిస్తే అపుడు అక్కను ఆదరించేవాడా? అలా జరక్కపోతే పారిజాతం యింకో నాలుగేళ్లకయినా ఆత్మహుతి చేసుకునుండేది. ఎలాగు ఆ చావు తప్పనప్పుడు ఆమెకో తోడు కోసం మన శైలేష్ నుంచడం మంచిదేగా. వాన్ని అంతలా మార్పించారు ఎంతనయం? న్యాయం రోజు రోజుకు విడిపడుతోంది. చట్టపరమైన న్యాయం, సామాజిక న్యాయం, వ్యక్తిగత న్యాయమనీ యిలా విడిపోతున్నాయ్. యిందులో ఏది కళంకప్రాయమైనా ఫర్వాలేదు గానీ వ్యక్తిగత న్యాయం చావకూడదు. అదే మానవత్వం. ఆ పని మీరు చేశారు. అందుకు మిమ్మల్ని అభినందించాలి".

"జానకిలో అంత విశ్లేషణాత్మక శక్తి ఎక్కడ్నుంచి వచ్చింది?" ఆశ్చర్యపోవడం కృష్ణమోహన్ వంతయ్యిది- ఆమెను అలాగే చూస్తుండిపోయాడు.

అంతలో తిరిగి ఆమే అంది- "వాడు ఎక్కుడుంటే ఏం? సుఖంగా వుండటం కావాలి. రేపు పెద్ద చదువు చదివి మనల్ని విడిచి దూరంగా వెళ్లాల్సి వచ్చినప్పుడు అంతే జరిగేది. అపుడు మనకు మనమే పిల్లాపాపలమై అన్యోన్యంగా వుండక పోదుమా? ఆప్యాయత అంతా మనమే పంచుకోకపోదుమా?"

ఆ చివరి వాక్యం తను శైలేష్‌కి చెప్పిన కథలో వాడటం గుర్తొచ్చింది. "వద్దు జానకి. నువ్వింకేం మాట్లాడకు. నేను వాళ్లని తీసుకురావడానికి ప్రయత్నిస్తాను" అంటూ కృష్ణమోహన్ క్రిందికి పరుగెత్తాడు గేరేజ్ వేపు.

తర్వాత కొద్దిసేపటికి కారు తీసుకుని బయటికి వేగంగా వెళ్లారాయన. వెళ్తున్న ఆయన్ని చూసి జానకి మనసులో అనుకుంది "ఎంతైన మీరు ధర్మవీరులు సుమండీ" అని.

